జోరుగా బెల్టు దందా



జిల్లాలో బెల్టు దుకాణాల్లో మద్యం విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. మూడు రోజుల్లోనే సుమారు 22 లక్షల రూపాయల విలువగల మద్యాన్ని పోలీసులు సీజ్ చేశారు.

- జిల్లాలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు
- లైసెన్స్ దుకాణాల నుంచే గ్రామాలకు యథేచ్ఛగా సరఫరా
- పోలీసుల తనిఖీల్లో పట్టుబడుతున్నా మారని తీరు
- మూడు రోజుల్లోనే రూ. 22 లక్షల మద్యం సీజ్

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బెల్టు దందా జోరుగా కొనసాగుతోంది. నియంత్రించాల్సిన సంబంధిత అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తుండడంతో పల్లెలు పట్టణాలని తేడా లేకుండా కిరాణా దుకాణం నుంచి మొదలుకొని నివాస గృహాల వద్ద మద్యం అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పోలీసులకు స్థానికులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అడపాదడపా దాడులు నిర్వహిస్తున్నా పూర్తిగా అడ్డుకట్ట పడడం లేదు.

వైన్ షాపుల నుంచే..

బెల్టు దుకాణాలు నిర్వహించే వారు వైన్ షాపుం నుంచే పెద్ద ఎత్తున కొనుగోలు చేసి తరలిస్తు న్నారు. ఓ వైపు గుడుంబా మానేసిన వారికి ప్రభుత్వం స్వయం ఉపాధి మార్గాలతో జీవనోపాధి కల్పిస్తుంటే, మరో వైపు బెల్టు దుకాణాలు పల్లె, పట్టణ ప్రజలను మత్తులో ముంచెత్తుతున్నాయి. నిబంధనలకు వ్యతిరేకంగా గ్రామాల్లో బెల్టు దుకాణాలు కొనసాగుతు న్నా అధికారులు పూర్తి స్థాయిలో కట్టడి చేయలేక పోతున్నారు. జిల్లాలోని కొందరు మద్యం షాపుల వారే కమీషన్లకు బెల్టు షాపుల నిర్వహిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇటీవల జిల్లాల్లో అక్రమంగా బెల్టు దుకాణా ల్లో సుమారు 22లక్షల రూపాయలు విలువ చేసే మద్యం పట్టుబడడం గమనార్హం. చింతలమానేపల్లి మండలం గూడెం గ్రామంలో బుధవారం పోలీసుల తనిఖీల్లో 21.5 లక్షల మద్యం లభించింది. మద్యాన్ని సీజ్ చేసి నలుగురిపై కేసు నమోదు చేశారు. గురువారం కాగజ్‌నగర్ మండలం బట్టుపల్లి గ్రామంలోని ఓ బెల్టుషాపులో కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం తనిఖీ చేసి అక్రమంగా నిల్వ చేసిన లక్షా ఇరువై వేల రూపాయల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఒక్కో గ్రామంలో 10 వరకు..

ఒక్కో గ్రామంలో సుమారుగా 10 బెల్టు షాపుల వరకు ఉంటాయి. ఇందులో రోజుకు ఒక్కో షాపు నుంచి రూ.5వేల నుంచి 10వేల మద్యం అమ్మకాలు జరిగితే సుమారుగా రోజుకు రూ. 50వేల నుండి లక్ష వరకు మద్యం అమ్మకాలు ఒక్కో గ్రామంలోనే జరుగు తున్నాయి. జిల్లాలో 33 వైన్స్ షాపులు, 3 రెస్టారెంట్ బార్లు ఉన్నాయి. 335 గ్రామ పంచాయతీలు, మరో 300 వరకు అనుబంధ గ్రామాలు ఉన్నాయి. జిల్లాలో దాదాపుగా వెయ్యికి పైగానే బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని తెలుస్తోంది. బెల్టు దుకాణాల్లో మద్యం బాటిళ్లను ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయిస్తున్నారు. క్వార్టర్ బాటిల్‌పై 20 నుంచి 30 రూపాయలు అధికంగా తీసుకుంటున్నారు. బీర్లపై సైతం 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నట్లు చెబుతున్నారు.

గూడెంలో పట్టుబడిన మద్యం



ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు

ఆసిఫాబాద్‌రూరల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో జిల్లా ఉపాధ్యాయులు కటకం మధుకర్, జ్యోతి పాల్గొని ప్రశాంసాపత్రాలు అందుకున్నారు. వారి వెంట ఉపాధ్యాయులు తిరుపతయ్య, రాజేష్, దుర్గాప్రసాద్, లక్ష్మీప్రసన్న ఉన్నారు.

'విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి'

ఆసిఫాబాద్ రూరల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలను రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు తీసుకోవాలని శుక్రవారం పీడీఎస్‌యూ నాయకులు అదనపు కలెక్టర్ డేవిడ్‌కు వినతి పత్రం అందజేశారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల్లో ఏటా పెద్ద సంఖ్యలో విద్యార్థులు చనిపోతున్నారని చెప్పారు. గురువారం ఖమ్మం జిల్లాలో శ్రీ చైతన్య విద్యా సంస్థలో యోగనందిని అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందన్నారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తిరుపతి, లెనిన్, సుశాంత్, అరుణ్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

పాకిడిగూడలో వైద్య శిబిరం

వాంకిడి, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): వాంకిడి మండలం లక్ష్మీపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పాకిడిగూడ గ్రామంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న పలువురి నుంచి రక్త నమునాలను సేకరించి మందులు పంపిణీ చేశారు. అనంతరం దోమల మందు పిచికారి చేశారు. ఎండలు అధికమవడంతో వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎండ దెబ్బ తగులకుండా చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్య క్రమంలో హెచ్‌ఈవో రవిదాస్, సిబ్బంది పుష్ప, భగవాన్‌దాస్, కమల తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

సిర్పూర్(టి), ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చీలపల్లికి చెందిన ఎల్పుల కార్తీక్‌కు నిమ్స్ ఆసుపత్రిలో గుండె చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.1.50 లక్షల ఎల్‌వోసీ(లైన్ ఆఫ్ క్రెడిట్)ని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు, ఆర్డీవో లోకేశ్వర్‌రావు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్‌లు, పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా అధికారులతో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 25వ తేదీ వరకు వార్షిక పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందో బస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల కోసం 19 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసి వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్, తపాలా, ఆర్టీసీ, విద్యుత్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం





ఆసిఫాబాద్‌లో ప్రయోగాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు, పెంచికలపేటలో..



కౌటాలలో ప్రయోగాలు పరిశీలిస్తున్న ఎంఈవో హనుమంతు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పాలు పాఠశాలల్లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఆయా పాఠశాలల్లో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో సైన్స్ పితామహుడు సీవీ రామన్ చిత్రపటానికి హెచ్‌ఎం సుభాష్ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బాబాపూర్‌లోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్‌ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రయోగాలను పలువురు తిలకించి ప్రసంశించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హేమంత్, సుకన్య, స్వాతి, రేణుక, సంఘరత్న పాల్గొన్నారు.

కౌటాల, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో శుక్రవారం జాతీయసైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈవో హనుమంతు మాట్లాడుతూ సీవీ రామన్ ఆవిష్కరణలు మన దేశానికి గొప్ప పేరు తెచ్చాయని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులకు పరిశీలించి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గణపతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మమత, మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పెంచికలపేట, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి పాఠశాల స్థాయి సైన్స్ ఫెయి ర్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రాకేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిం చుకోవాలని ఎంఈవో సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గుండె అంతర్నిర్మాణం, చంద్రయాన్-3, చిల్లికట్టర్, నేచురల్ సోప్ మేకింగ్, రేయిన్ వాటర్ కన్సర్‌వేషన్, బిందు సేద్యం, తరగని వనరు- సౌరశక్తి, పేపర్ రీసైక్లింగ్, సోలార్‌కూలర్, జనతా ఫ్రిడ్జి, తదితర ప్రయోగాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్‌కుమార్, మహ్మద్‌తాజ్ పాషా, రాజకమలా కర్‌రెడ్డి, శిల్ప, స్వప్న, సునీత, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడిపై వ్యాఖ్యలు సరికాదు

- మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు

ఆసిఫాబాద్‌రూరల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజక వర్గ ఇన్‌చార్జి శ్యాంనాయక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావుపై చేసిన వ్యాఖ్యలు సరికాదని, వీటిని ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం వాంకిడి, రెబ్బెన, తిర్యాణి, ఆసిఫాబాద్, కెరమెరి మండలాల అధ్యక్షులు, పార్టీ జిల్లా నాయకులతో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల రోజు శ్యాంనాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. పార్టీ అధ్యక్షుడితో పాటు నలుగురిపై అట్రాసిటీ కేసు నమోదు చేయడం సరైన విధానం కాదన్నారు. భవిష్యత్తు కార్యాచరణపై చర్చించడానికి మొదట ఐదు మండలాల నాయకులతో సమావేశం నిర్వహించామని చెప్పారు త్వరలనే నియోజక వర్గ స్థాయి సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు వసంతరావు, అనీల్‌గౌడ్, కుసుంబరావు, చరణ్, దేవాజీ, దీపక్, సాయి, రవీందర్, మారుతి, నారాయణ, బాబురావు, సోమశేఖర్, సలీం, కళావతి పాల్గొన్నారు.

ఉద్యోగులకు సేవలతోనే గుర్తింపు



వసంత్ దంపతులను సన్మానిస్తున్న డీపీఆర్‌వో సంపత్‌కుమార్

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులకు సేవలతోనే గుర్తింపు లభిస్తుందని జిల్లా పౌరసంబంధాలశాఖ అధికారి సంపత్ కుమార్ అన్నారు. శుక్రవారం డీపీఆర్‌వో కార్యాలయంలో సబార్డినేట్ పని చేస్తున్న మేకల వసంత్‌కుమార్ పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు పదవీ విరమణ పొందడం తప్పదన్నారు. ఈ సందర్భంగా వసంత్‌కుమార్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది రమేష్, వెంకటేష్, పాషా, శ్రీనివాస్, కుటుంబ సభ్యులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం

సిర్పూర్(యు), ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాలలో పని చేస్తున్న ప్రధాన ఉపాధ్యాయుడు ఆంధ్రయ్య శుక్రవారం పదవీ విరమణ పొందడంతో శుక్రవారం ఆయనను ఎంఈవో కుడ్మేత సుధాకర్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించార కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటస్వామి, ఎంఆర్సీ సిబ్బంది సంతోష్, ఆత్రం హన్మంత్‌రావు, విఠల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

వాంకిడి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండల కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంకులో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ నంద కిశోర్ మాట్లాడుతూ ప్రతీ వినియోగదారుడు బీమా సదుపాయం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కోసం ఏడాదికి రూ.20, ప్రధాన మంత్రి జీవనజ్యోతి యోజనకు రూ.436 చెల్లించాల్సి ఉంటుందన్నారు. అటల్ పెన్షన్‌యోజన పథకం ద్వారా అతి తక్కువ పెట్టుబడితో వృద్ధాప్యంలో అధిక ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం మహేష్, సీసీలు విఠల్, వేణుగోపాల్, శ్యాంరావు, సిబ్బంది అఖిల్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

బెజ్జూరు, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించి ఈపీఎఫ్ వివరాలు తెలియజేయాలని శుక్రవారం పీహెచ్‌సీ సూపరింటెండెంట్ అవినాష్‌కు ఏటీ యూసీ ఆసుపత్రి ఉద్యోగులు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంట్రాక్టర్‌కు పలు మార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని చెప్పారు. వెంటనే వేతనాలు ఇవ్వాలని కోరారు. కార్యమంలో రాజ్‌కుమార్, శ్రీనివాస్, చంద్రశేఖర్, లక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు.

పోచమ్మ చెరువుపై నిర్లక్ష్యం

- పూడిక నిండి నిల్వని నీరు
- ఆయకట్టుకు సాగు నీరు లేక రైతుల అవస్థలు



మరమ్మతు చేపట్టని పోచమ్మ చెరువు మత్తడి

బెజ్జూరు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం సమీపంలోని పోచమ్మ చెరువు మరమ్మతులపై పట్టింపు కరువైంది. ఈ చెరువు మరమ్మతుపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో ఆయకట్టు రైతులకు సాగునీరు అందక పొలాలు బీడుగా మారుతున్నాయి. పోచమ్మ చెరువులో పూర్తిగా పూడిక నిండిపోవడంతో నీరు నిల్వ లేకుండా పోతోంది. దీంతో ఆయకట్టు రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందడం లేదు.

సుమారు 100 ఎకరాలు..

మండల కేంద్రంలో ఉన్న పోచమ్మ చెరువు ఆయకట్టు కింద సుమారు 100ఎకరాల సాగు విస్తీర్ణం ఉంది. కానీ పూడికతో నిండిపోవడంతో ప్రస్తుతం 20నుంచి 30ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతోంది. చెరువు పొర్లుమత్తడి కూడా పూర్తిగా మరమ్మతుకు గురైంది. అయినా నీటిపారుదల శాఖ అధికారులు కాని ప్రభుత్వ కానీ చెరువు మరమమ్మతుపై దృష్టి సారించడం లేదని రైతులు వాపోతు న్నారు. ఆయకట్టు రైతులు ఎన్నో ఏళ్లుగా మరమ్మతులు చేపట్టాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం చెబుతున్నారు. ఏళ్లుగా ఆయకట్టు కింద భూములకు సాగునీరందక పొలాలన్ని బీడుగా మారుతున్నాయని రైతులు వాపోతున్నారు. చెరువులో పూడిక నిండి పోవడంతో వర్షపు నీరు నిల్వ లేకుండా పోతోందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

గెలుపుపై ఆశలు

- ఎవరి ధీమాలో వారే
- ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

ముందెన్నడూ లేని విధంగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను తలపించేలా జరిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ మధ్య నువ్వా..నేనా అన్నట్లు సాగిన పోరులో విజయం ఎవరిని వరించను న్నదోనని ప్రజలు ఆసక్తిగా చర్చించుకుంటుండగా తామే గెలుస్తామని ఎవరికివారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. హోరాహోరీగా సాగిన ముక్కోణపు పోటీలో మొదటి, రెండు స్థానాల్లో నిలిచేదెవరూ.. మూడో స్థానంలో ఉండేదెవరూ.. అన్నదాని పైనే అన్ని రాజకీయ పార్టీలు కూడికలు.. తీసివేతలతో తలపడుతున్నాయి. తొలి ప్రాధాన్యత ఓటుతో ఎవరు గెలిచే అవకాశం లేదన్నది స్పష్టంగా తేలిపోయింది. తొలి ప్రాధాన్యత ఓటుతో అభ్యర్థి విజయం సాధించాలంటే పోలైన ఓట్లలో చెల్లిన ఓట్లలో 50 శాతాని కంటే ఒక ఓటు అధికంగా రావలసి ఉం టుంది. ఏకపక్షంగా పోలింగ్ జరుగకపోవడం, ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్కరికి ఓట్లు ఎక్కువగా పోల్ కావడంతో తొలి ప్రాధాన్యత ఓటుతో ఎవరు గెలిచే అవకాశం లేదని భావి స్తున్నారు. దీనితో రెండవ ప్రాధాన్యత ఓ ట్లు ఎవరికి ఎక్కువగా పోలయ్యాయి.. ఎవరు.. ఎవరి తలరా తలు మార్చనున్నారు అన్నది అంతుపట్టకుం డా మారింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో 56 మంది పోటీలో ఉన్నా ఎలిమినేషన్ పద్ధతిలో ఓట్ల లెక్కింపు చేపట్టే క్రమంలో తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థి నుంచి మొదలు పెట్టి ఎలిమినేట్ చేస్తూ అతడి బ్యాలెట్‌లో రెండో ప్రాధాన్యత ఓట్లు ఎవరికి వస్తే వారికి వాటిని కలుపు తూ వెళ్తారు. చివరికి మూడో స్థానంలో నిలిచే అభ్యర్థి బ్యాలెట్‌లో వచ్చిన రెండవ ప్రాధాన్యత ఓట్లు ఎవరి కి అనుకూలంగా వస్తాయో వారు గెలు పొందే అవకాశాలు ఉంటాయి.

ఉపాధ్యాయ స్థానంలో..

ఉపాధ్యాయ స్థానంలో అంచనాకు మించి పోలింగ్ జరుగడంతో విజయం ఎవరిని వరిస్తుందనేది స్పష్టంగా చెప్పలేని పరిస్థితి నెలకొన్నది. బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య, సిట్టింగ్ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, పీఆర్‌టీయూ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డితో పాటు మరో 12 మంది పోటీలో ఉన్నప్పటికీ ప్రధానంగా మల్క కొమురయ్య, వంగ మహేందర్‌రెడ్డికే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్యకు అధికంగా ఓట్లు పోలైనట్లు ఆ పార్టీ చెబుతుండగా, ఇతర జిల్లాల్లో మహేందర్‌రెడ్డి కూడా గట్టి పోటీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే బీజేపీ మాత్రం పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి గెలుస్తామని ఉపాధ్యాయ స్థానంపై ధీమాతో ఉన్నది. ఈ ఫలితాలపై కూడా ఉపాధ్యాయవర్గాల్లో చర్చలు జోరుగా సాగుతున్నాయి.

కార్డుదారులకు ఉపాధిహామీ పనులు

● అగిడి రాజన్న, ఈజీఎస్ ఏపీవో



ఆంధ్రజ్యోతి : కార్డుదారులకు ఉపాధిహామీ పనులు కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలు ఏంటి?

ఏపీవో : వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో అడిగిన వారందరికి పని కల్పిస్తున్నాం. వ్యవసాయ అనుబంధ పనులకు ప్రాధాన్యం ఇస్తున్నాం. చేలల్లో రాళ్లు తొలగించే పనులు ఏర్పాటు చేయిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి : కూలీలకు ఎలాంటి సూచనలు ఇస్తున్నారు?

ఏపీవో : ప్రతి రోజు గ్రామాల్లో పర్యటిస్తూ ఉపాధి పనులు చేస్తున్న కూలీలఇబ్బందులు తెలుసుకుంటున్నాం. పనులను వేగవంతం చేయాలని సిబ్బందికి సూచనలు ఇస్తున్నాం. కూలీలకు మధ్యాహ్నం వరకు పనులు పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : ఉపాధిహామీ పనులు చేపట్టే చోట వసతుల కల్పనకు ఏం చర్యలు తీసుకుంటున్నారు?

ఏపీవో : ఉపాధి పని చేసే ప్రదేశాల్లో కూలీలకు సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నాం. తాగునీరు, నీడ వసతి ఏర్పాటు చేస్తున్నాం.

- బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి)

పేకాటరాయుళ్ల అరెస్టు

జన్నారం, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : రేండ్లగూడ గ్రామంలో శుక్రవారం పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ రాజవర్దన్ తెలిపారు. సమాచారం మేరకు దాడి చేసి నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 1600 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మొండి బకాయిలపై నజర్





● మూడేళ్లుగా ఆస్తి పన్ను కట్టని వారికి రెడ్ నోటీసులు
● మార్చి 31లోగా చెల్లించాలని సూచన
● ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో ఆస్తి పన్ను బకాయిలు ఉన్న వారికి అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. అధికారులు వారం రోజులుగా 30 వార్డుల్లో కనీసం మూడేళ్లుగా ఆస్తి పన్ను చెల్లించని మొండి బకాయిదారులకు రెడ్ నోటీసులను జారీ చేస్తున్నారు. ఇప్పటి వరకు 350 రెడ్ నోటీసులు కమిషనర్ అంజయ్య ఆధ్వర్యంలో అందజేశారు. రెడ్ నోటీసులు జారీ చేసిన తర్వాత వారం రోజుల్లోనే పెండింగ్ బకాయిలు కట్టాల్సి ఉంటుంది. ఈ నోటీసులిచ్చిన తర్వాత బకాయిలు కట్టక పోతే మున్సిపల్ నిబంధనల ప్రకారం ఇంటికి సంబంధించిన ఆస్తులను జప్తు చేసే అవకాశం ఉంది. కొన్ని సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిలను వసూలు చేసేందుకు అదనపు కలెక్టర్ దీపక్ తివారి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మేనేజర్ క్రాంతి, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలోనే మొండి బకాయిల జాబితాను అందజేశారు. బకాయిల వసూలు కోసం రెడ్ నోటీసులను ఆస్తి పన్నుదారులకు అందజేస్తున్నారు.

● మున్సిపాలిటీలో 14 వేల ఇళ్లు..

కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో 14వేల ఇళ్లు ఉన్నాయి. ఇందుకు సంబంధించి రూ.3.92 కోట్ల మేర ఆస్తి వసూలు చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు రూ.1.92 కోట్ల మేర వసూలు చేశారు. ఇంకా రూ.2 కోట్లు మేర వసూలు కావాల్సి ఉంది. ఆస్తి పన్ను వసూళ్లను వేగవంతం చేసేందుకు 30 వార్డుల్లో 30 మంది వార్డు అధికారులను ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మేనేజర్ క్రాంతి దీనిపై దృష్టి సారించి సిబ్బందికి సూచ నలు చేస్తున్నారు. ఇప్పటి వరకు 350 మందికి 30 వార్డుల్లో ఈ నోటీసులు అందజేశారు. పన్ను చెల్లించేందుకు మొండిగా వ్యవహరిస్తున్న వారిని మున్సిపల్ కమిషనర్ అంజయ్య కలిసి అవగాహన కల్పిస్తున్నారు. మార్చి 31 కల్లా పెండింగ్ బకాయిలు చెల్లించాలని కోరుతున్నారు. పూర్తి చేయాలని అందరికి వివరిస్తున్నారు. అదనపు కలెక్టర్ సైతం వార్డుల్లో పర్యటించి సిబ్బందికి సూచనలు చేస్తున్నారు.



వార్డుల్లో పర్యటిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి(ఫైల్)



రెడ్ నోటీసులను అందజేస్తున్న మున్సిపల్ సిబ్బంది(ఫైల్)

ఆస్తి పన్ను వసూళ్లకు చర్యలు..

- అంజయ్య, మున్సిపల్ కమిషనర్



మున్సిపాలిటీలో వందశాతం ఆస్తి పన్ను వసూళ్లకు చర్యలు తీసుకుంటున్నాం. ఆస్తి పన్నులు సక్రమంగా చెల్లిస్తేనే పట్టణంలో అభివృద్ధి పనులు కొనసాగుతా యని ప్రజలకు వివరిస్తున్నాం. ఇప్పటి వరకు మొండి బకాయిల జాబితాలో ఉన్న 350 మందికి రెడ్ నోటీసులను జారీ చేశాం. మార్చి 31కల్లా బకాయిలు చెల్లించాలని కోరుతున్నాం.

కత్తితో దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు

బెల్లంపల్లిరూరల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన దుర్గం మహేందర్ అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన దుర్గం సాయి , దుర్గం సన్ని, కోట బానేష్‌లు దాడి చేయగా వీరిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు తాళ్లగురిజాల ఎస్ఐ రమేష్ తెలిపారు. గ్రామంలో కంకులు అమ్ముకోవడం కోసం మహేందర్ గుడిసె వేసుకుంటుండగా ముగ్గురు గొడవపడి వెళ్లిపోయారు. చంద్రవెల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వద్ద మహేందర్ డ్రైవర్ పని చేసుకునేవాడు. ఈ క్రమంలో బొలేరోను చంద్రవెల్లిలో పెట్టేందుకు వెళ్తుండగా గురువారం రాత్రి నిందితులు మహేందర్ నడుపుతున్న బొలేరోకు ద్విచక్రవాహనం అడ్డుపెట్టి కత్తితో దాడి చేశారని ఎస్ఐ తెలిపారు. గాయాలపాలైన మహేందర్‌ను కుటుంబీకులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మహేందర్ తల్లి యశోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

మంచిర్యాల క్రైం, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం హమాలీ రైల్వే గేటు సమీపంలో శుక్రవారం నస్పూరి వినయ్(30) రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్టు జీఆర్‌పీ ఎస్ఐ మహేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నస్పూరి వినయ్ రామన్‌కాలనీ మందమర్రిలో నివాసం ఉంటున్నాడు. వినయ్ సింగరేణిలో ప్రైవేటు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మృతునికి భార్య భాగ్య లక్ష్మితో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అడవి పంది దాడిలో ఒకరికి స్వల్ప గాయాలు

పెంచికలపేట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): దరోగపల్లి గ్రామానికి చెందిన అంబేడ్కరి రాజయ్య అనే రైతుకు అడవి పంది దాడిలో స్వల్ప గాయాలయ్యాయి. బీట్ అధికారి అరవింద తెలిపిన వివరాల ప్రకారం.. రాజయ్య చెడ్వాయి గ్రామ సమీపంలోని తన చేనులో పత్తి కట్టె ఎరుతున్న సమయంలో అడవి పంది ముందు నుంచి ఒక్కసారి దాడి చేసింది. రాజయ్యను అటవీ అధికారులు కాగజ్‌నగర్‌లోని ఆసుపత్రికి తరలించారు.

ప్రధానోపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు

భీమిని, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన భీమిని మండలంలోని జగ్గయ్యపేట ప్రాథమిక పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు రేగుచెట్ల రమేశ్‌పై శుక్రవారం పోక్సో కేసు నమోదైంది. రేగుచెట్ల రమేశ్ 2018 నుంచి విధులు నిర్వహిస్తున్నాడు. అక్కడి పాఠశాలలో ఐదో తరగతి బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో బాలిక విషయాన్ని తల్లిదండ్రులు తెలిపింది. దీంతో బాలిక తల్లిదండ్రులు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సదరు ఉపాధ్యాయుడు బాలికలపై ఎక్కడపడితే అక్కడ చేతులు వేస్తూ అసభ్యకరంగా ప్రవర్తించేవాడని ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఇదే పాఠశాలలో ఉపాధ్యాయుడు రమేష్ ప్రవర్తనపై గ్రామంలోని తల్లిదండ్రులు అప్పటి విద్యాధికారికి ఫిర్యాదులు చేశారు. సదరు ఉపాధ్యాయుడిని మందలించిన సందర్భాలు ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. ఉపాధ్యాయుడి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో తమ పిల్లలను వేరే చోట చేర్పించినట్లు తెలిపారు. అయినా సదరు ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తిస్తుండడంతో విసిగు చెందిన తల్లిదండ్రులు శుక్రవారం పోలీసులను ఆశ్రయించారు. ఈ విషయంపై ఎస్సై విజయ్‌కుమార్‌ను వివరణ కోరగా సదరు బాలిక తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయుడిపై ఫిర్యాదు చేశారని, చెప్పారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి



మాట్లాడుతున్న డీఈఓ యాదయ్య

ఆసిఫాబాద్ రూరల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించేందుకు ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవలని డీఈవో యాదయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మూడు రోజుల నిర్వహించే ప్రేరణ, నైపుణ్య పెంపు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ్య పుస్తకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, తరగతి గది ప్రక్రియలు స్విహించాలని, విద్యా ప్రమాణాలు, అభ్యసన ఫలితాలు మీద పూర్తి అవగాహన ఉండాలని ఈ మేరకు డీఈవో సూచించారు. . కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి శ్రీనివాస్, ప్రధానోపా ధ్యాయుడు సుభాష్, ఆర్పీలు శంకర్, రమేష్, వెంకటేష్, చైతన్య, బాలకృష్ణ, రంగయ్య, రాజేందర్, మహేందర్, గోవిందరావు, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

జైనూర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై సాగర్ తెలిపారు. కెరమెరి మండలంలోని ఝరి నుంచి జైనూరు వైపు వస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను తనిఖీలో భాగంగా పట్టుకున్నామని చెప్పారు. ట్రాక్టర్ డ్రైవర్ హనుమన్లుతో పాటు యజమాని ఇస్మాయిల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

రెబ్బెన, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ(టీజీఎఫ్‌డీసీ) కాగజ్‌నగర్ రేంజ్ పరిధిలోని రెబ్బెన మండలం గంగాపూర్ ప్లాంటేషన్‌లో శుక్రవారం అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్లాంటేషన్ మేనేజర్ సురేష్‌కుమార్ నివారణకు తీసుకోవల్సిన అంశాలపై వివరించారు.

పూలాజీబాబా ధ్యాన కేంద్రం వార్షికోత్సవం



జెండా ఆవిష్కరిస్తున్న భక్తులు

ఆసిఫాబాద్ రూరల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామంలో శుక్రవారం పూలాజీ బాబా ధ్యాన కేంద్ర వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక విషయాలపై ప్రవచించారు. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని సూచించారు. అంతకు ముందు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రవీందర్, బాబా కుమారులు కేశవ్‌రావు, భక్తులు పాల్గొన్నారు.

ముగిసిన జాతర

పెంచికలపేట/కౌటాల, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): పెంచికలపేట మండలంలోని పెద్దవాగు సమీపంలో భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు సాగిన జాతర శుక్రవారం ముగిసింది. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అగ్ని గుండ ప్రవేశాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కౌటాల మండలం తాటిపల్లి(కుర్దా) వద్ద మూడు రోజులుగా నిర్వహించిన జాతర మహోత్సవం శుక్రవారం మహాప్రసాదం కార్యక్రమంతో ముగిసింది.

పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్న పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన అధికారులతో వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి పరీక్షల కోసం 36 కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు 6,779 మంది విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. విద్యార్థుల కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, తాగునీరు, ఫర్నిచర్, వెలుతురు, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సూచిచారు. సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు, ఇన్‌చార్జి డీఈవో యాదయ్య, పరీక్షల నిర్వహణ కమిషనర్ ఉదయ్‌బాబు, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, షెడ్యూల్‌కులాల అభివృద్ధి అధికారి సజీవన్, జిల్లా రవాణాధికారి రాంచందర్, జిల్లా వైద్యాధికారి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

● యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

నిరుద్యోగ యువతకు నైపుణ్యతపై శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం నిరుద్యోగ యువత, శిక్షణ, ఉపాధి కల్పన అంశాలపై సంబంధింత శాఖలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు నైపుణ్యతపై శిక్షణ అందించి ఉపాధి అవకాశాలను కల్పించాలని తెలిపారు. యువతు లకు జ్యుట్ బ్యాగుల తయారీ, ఎంబ్రాయిడరీ రంగాలో శిక్షణ ఇవ్వాలన్నారు. యువతకు భవన నిర్మాణం, పీఓపీ, పేయింటింగ్, ఎలక్ట్రీషియన్, మార్బుల్స్, ప్లంబింగ్, ఫ్లోరింగ్ వంటి వాటిపై శిక్షణ అందించాలని సూచించారు. సమావేశంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్, షెడ్యూల్‌కులాల అభివృద్ధి అధికారి సజీవన్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి అశోక్, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

● పనులను వేగవంతం చేయాలి

జిల్లాలో ఈజీఎస్ పథకంలో చేపట్టిన సిమెంట్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తా రాంతో కలిసి అధికారులతో ఉపాధిహామీ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు నెలరోజుల్లోనే పూర్తి చేయాలని చెప్పారు. ఉపాధి పనుల్లో కూలీల హాజరు శాతం పెరిగేలా దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం రెస్క్యూ ఆపరేషన్‌లో సింగరేణి బృందాలు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొనేందుకు శ్రీరాంపూర్ ఏరియా నుంచి ఒక సంక్షేమాధికారి, 40 మంది ఉద్యోగులు, ఒక సూపర్‌వైజర్, ఒక సెక్యూరిటీ గార్డు తరలివెళ్లారు. గురువారం రాత్రి 11.30 గంటల ప్రాంతంలో ఆర్టీసీ బస్సు ద్వారా తరలించారు. ఈ సందర్భంగా జీఎం ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు తమ ఉద్యోగులను పంపిస్తున్నా మన్నారు. రక్షణ చర్యలు తీసుకుంటూ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని రక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం సత్యనారాయణ, డీజీఎం(పర్సనల్) అరవిందరావు, ఏరియా రక్షణాధికారి శ్రీధర్‌రావు, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు కె వెంకటేశ్వర్ రెడ్డి, ఏజెంట్లు రాజేందర్, శ్రీధర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. కాగా శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు సింగరేణి ఆధ్వర్యంలో సింగరేణి రెస్క్యూ బృందాలు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాయి. 250 మంది బృంద సభ్యులు నాలుగు షిఫ్టులుగా కొనసాగుతున్న పనులను సీఎండీ ఎన్ బలరాం పర్యవేక్షిస్తున్నారు.



టన్నెల్‌లోకి వెళ్తున్న సీఎండీ బలరాం

ఉద్యోగుల కృషి అభినందనీయం

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): సింగరేణి అభివృద్ధిలో ఉద్యోగుల కృషి అభినందనీయమని శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ అన్నారు. జీఎం కార్యాలయంలో ఆఫీస్ అటెండెంట్‌గా 37 ఏళ్ల 9 నెలలు పనిచేసిన బాజీరెడ్డి సురేష్, స్వీపర్‌గా 38 ఏళ్ల 11 నెలలు పనిచేసిన గోమాస లక్ష్మీ ఉద్యోగ విరమణ పొందుతున్న వారిని జీఎం సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం సత్యనారాయణ, డీజీఎం(పర్సనల్) అరవిందరావు, ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు కె. వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

రెబ్బెన, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): కార్మికులు ఆరోగ్యంపై దృష్టి సారించాలని బెల్లంపల్లి ఏరియా జీఎం విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బెల్లంపల్లి ఏరియా జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల పదవి విరమణ పొందుతున్న ఏరియా సర్వేయర్ చంద్రశేఖర్ తదితరులను సన్మానించారు. ఎస్ఓటు జీఎం కె.రామజల్లు, ఏరియా ఇంజినీర్ రామనాథం తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ ఓసీపీలో ఆఫీస్ అటెండెంట్‌గా పనిచేస్తున్న షేక్ తాజుద్దీన్, జనరల్ మజ్దూర్ బెల్లం తిరుపతిలను పీవో శ్రీనివాస్, మేనేజర్ బ్రహ్మా జీరావు సన్మానించారు. తాజుద్దీన్ రాంచీలో గత నెల 3, 4 తేదీల్లో జరిగిన కోల్ ఇండియా క్యారమ్స్ పోటీల్లో సింగరేణి జట్టు పక్షాన పాల్గొని చాంపియన్‌షిప్ సాధించాడు. తిరుపతి గతేడాది భూపాలపల్లిలో నిర్వహించిన హాకీ పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించిన జట్టుకు ప్రాతిని ధ్యం వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి ఏరియా అభివృద్ధికి కృషి

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మందమర్రి ఏరియా అభివృద్ధికి గ్రూపు ఏజెంటుగా పని చేసి జీఎంగా కొత్తగూడెంకు బదిలీపై వెళ్తున్న రాందాసు సేవలు మరువలేనివని మందమర్రి జీఎం దేవేందర్ తెలిపారు. శుక్రవారం స్థానిక జీఎం కార్యాలయంలో రాందాసు ఆత్మీయసమేశనానికి జీఎం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణిలో ఉద్యోగిగా చేరి జీఎంగా స్థాయికి ఎదిగిన వ్యక్తి అని కొనియాడారు. కార్మికుల సమస్యలను పరిష్కరిస్తూనే సంస్థ అభివృద్ధికి నిరంతరం ఆయన పాటుపడ్డారన్నారు. మందమర్రిలో ఎలాంటి పేరును సంపాదించారో కొత్తగూడెంలో కూడ అదే పేరును సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం విజయప్రసాద్, జనరల్ మేనేజర్, అన్ని గనుల, డిపార్టమెంట్ల హెచ్ఓడీలు తదితరులు పాల్గొన్నారు.



జనరల్ మజ్దూర్ పేరు మార్పు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో అమలవుతున్న జనరల్ మజ్దూర్ డిసిగ్నేషన్‌ను నుంచి జనరల్ అసిస్టెంట్‌గా సంబోధించనున్నారు. ఈ మేరకు కోల్ ఇండియా యాజమాన్యం నుంచి శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. బీసీసీసీఐ-11వ కమిటీ నాలుగో సమావేశంలో పలు యూనియన్లకు చెందిన ప్రతినిధులు డిసిగ్నేషన్‌ను మార్చాలని ప్రతిపాదించగా, ఈ మార్పు చోటు చేసుకుంది. ఈ మేరకు కమిటీ అప్రూవల్ లభించిందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ, నాన్ ఎగ్జిక్యూటివ్ కేడర్ ఎంప్లాయిగా కేటగిరీ-1లో పనిచేస్తున్న వారికి సింగరేణిలో కొన్నేళ్లుగా మజ్దూర్ అని ఉండడంతో సామాజికంగా అసమానతలకు గురవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో తమ యూనియన్ల నుంచి వెళ్లిన విజ్ఞప్తిని కోల్ ఇండియా యాజమాన్యం పరిగణలోకి తీసుకొని జనరల్ మజ్దూర్ డిసిగ్నేషన్‌ను జనరల్ అసిస్టెంట్‌గా మార్చారని తెలిపారు.

మందమర్రిటౌన్, (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పని చేస్తున్న జనరల్ మజ్దూర్‌డిసిగ్నేషన్‌ను తొలగించేందుకు యాజమాన్యం అంగీకరించిందని, దీనికి బదులు జనరల్ అసిస్టెంట్‌గా కొనసాగనుందని హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం ఆయన ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఐఎల్ ముందు ప్రతిపాదనలు పెట్టడడంతో ఆమోదింపచేయడం తమ యూనియన్ విజయమని అన్నారు.

కైరిగూడ ఓపెన్‌కాస్టు పరిశీలన



ఓపెన్‌కాస్టును పరిశీలిస్తున్న అటవీశాఖ సలహాదారుడు మోహన్ పరిగన్

రెబ్బెన, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): సింగరేణి అటవీ శాఖ సలహాదారు మోహన్ పరిగన్ శుక్రవారం బెల్లంపల్లి ఏరియాలోని కైరిగూడ ఓపెన్‌కాస్టును పరిశీలించారు. కైరిగూడ ఓసీ, డీ1, డీ2, డీ3 డంపులను వాటిపై నాటిన మొక్కలను పరిశీలించారు.

- అభ్యసన కేంద్రాలతో సంపూర్ణ అక్షరాస్యత దిశగా అడుగులు
- 'ఈచ్ వన్ టీచ్ ఫైవ్' నినాదంతో చదువులో ముందుకు
- చదువుతో పాటు వృత్తివిద్య శిక్షణ తరగతులు
- ఆసక్తి చూపుతున్న మహిళలు





అక్షరాలు దిద్దుతున్న మహిళలు

పలకా, బలపం పట్టి.. అక్షరాలు దిద్ది

కాసిపేట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : అభ్యాసన కేంద్రాలు ఏర్పాటు చేసి మండలంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు జిల్లా అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. కలెక్టర్ కుమార్ దీవక్ కాసిపేట మండలాన్ని దత్తత తీసుకుని వంద శాతం అక్షరాస్యత సాధించేందుకు అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ అభ్యసకుల్లో ఆసక్తిని పెంచుతున్నారు. దీనికి మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు కంపెనీ సీఎస్ఆర్ నిధుల నుంచి రూ. 13.40 లక్షలు నిధులు కేటాయించి ఆర్థికంగా మద్దతు తెలిపింది. మండలం లోని 22 గ్రామపంచాయతీల్లో ప్రతి పంచాయతీకి అ భ్యసన కేంద్రాలను ఏర్పాటు చేసి వలంటీర్లను నియమిం చారు. మహిళలకు చదువుతో పాటు వృత్తి శిక్షణ కోర్సులు నేర్పించి ఆర్థికంగా బలపడేందుకు ఇండ్ల లోనే కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసే చర్యలు చే పడుతున్నారు. దీంతో స్థానిక మహిళలు చదువు ప ట్ల ఆసక్తిని పెంచుకుని కేంద్రాలకు హాజరవుతున్నారు.

మండలంలో 3,462 మంది నిరక్షరాస్యులు

ఆదివాసీ మండలం కాసిపేటలో 3462 మంది వ యోజనులు నిక్షరాస్యులుగా ఉన్నట్లు అధికారులు గు ర్తించారు వీరికి వలంటరీలతో పాటు వృత్తి విద్య శి క్షణ పొందిన వారిరందరు కలిసి ఈచ్ వన్ టీచ్ ఫై వ్ అనే నినాదంతో ముందుకు వెళ్తున్నారు. చదువు కున్న ప్రతి ఒక్కరు ఐదుగురు నిరక్షరాస్యులను దత్త త తీసుకుని అక్షరజ్ఞానం నేర్పించాలనే నిబంధనలు పెట్టారు. ఫిబ్రవరి 17న ప్రారంభమైన ఈ కార్యక్రమం మార్చి 31 లోగ వంద శాతం అక్షారస్యత సా ధించాలనే లక్ష్యాన్ని నిర్ధారించారు. అంగన్‌వాడీ, ఇం దారాక్రాంతి, పంచాయతీరాజ్ శాఖలను భాగస్వా మ్యం చేశారు. అందరి కృషితో సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు అన్ని శాఖల అధికారులు శ్రమిస్తున్నారు. అక్షరాస్యతపై ఇప్పటికే కలెక్టర్ రెండు సార్లు సమావేశాలు నిర్వహించడం విశేషం.



కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న మహిళలు

వృత్తి విద్య శిక్షణపై ఆసక్తి

మహిళలకు చదువుతో పాటు వృత్తి విద్య శిక్షణతరగతులు నిర్వహిస్తుండడంతో చదువుపట్ల ఆసక్తి పెంచుకుంటున్నారు. 22 పంచాయతీల్లో ఒక్కో పంచాయతీకి రెండు కుట్టు మిషన్‌లను అందజేశారు. అలాగే అగర్‌బత్తీ, క్యాండీల్స్ తయారీతో పాటు మగ్గం వర్కుపై ట్రైనర్లను ఏర్పాటు చేసి మహిళలకు శిక్షణ ఇస్తున్నారు. దీంతో మహిళలకు ఆర్థికభరోసా ఏర్పడి అభ్యసన కేంద్రాల్లో మహిళల హాజరు శాతం పెరి గింది. మహిళలు చదువుతో పాటు అన్ని రంగాల్లో ఎదిగినప్పుడే కుటుంబం ఆర్థికం గా బలపడుతుంది. ప్రతి మహిళ అక్షర జ్ఞానం కలిగి ఉండాలని అధికారులు అవ గాహన కల్పిస్తున్నారు. అనంతరం కుటీర పరిశ్రమల ఏర్పాటుకు బ్యాంకులు సహకరి స్తుండడంతో మహిళల్లో నూతన ఉత్తేజం పెరుగుతోంది.

అక్షరాలతో పాటు అంకెలు తెలుస్తున్నాయి



రాత్రి బడిలో చదువుకోవడం వల్ల నాకు అక్షరా లతో పాటు అంకెలు కూడా తెలుస్తున్నాయి. నేను స్వయం సహాయక సంఘంలో అధ్యక్షురాలిగా ఉన్నా ను. గ్రూపు మీటింగ్ జరిగితే హాజరైన సభ్యుల పేర్లు, పొదుపు, బ్యాంకు అప్పులను సొంతంగా లెక్క పెట్టు కుని జమ చేస్తున్నా. దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు బస్సు ఎక్కడకు వెళ్తుందని ఎవర్ని అడగాల్సిన అవ సరం లేకుండా బస్సు బోర్డును సొంతంగా చదువు కుంటున్నాను. దీంతో నాకు చదువు రాదనే బెంగ పోయింది.

\- రొడ్డ శాంత, మల్కేపల్లి

ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి



అందరికి చదువు నేర్పడంలో అందరు బాధ్యత తీసుకోవాలి. అందర్ని సమన్వయం చేసుకుంటూ వం ద శాతం అక్షరాస్యత సాధించేందుకు కృషి చేస్తు న్నాం. అభ్యసకుల ఖాళీ సమయాన్ని తెలుసుకుని వారికి చదువు చెబుతున్నాం. ప్రతి గ్రామంలో వలం టీర్లను నియమించాము. అలాగే చదువు రాని ప్రతి ఇంట్లో చదువుకున్న కొడుకు, కూతురు, కోడళ్లు ఉం టారు. కుటుంబీకులు బాధ్యత తీసుకుని చదువు నే ర్పించాలి. మహిళలకు చదువుతో పాటు వృత్తి శిక్షణ కోర్సులను నేర్పిస్తున్నాం. ఇది మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది.

\- గుండ సంధ్య, మండల కో-ఆర్డినేటర్

వందశాతం అక్షరాస్యతతో మండలం ఆదర్శంగా నిలవాలి



కాసిపేట మండలం వంద శాతం అక్షరాస్యత సా ధించి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలి. ఆదివాసీ మం డలం కావడంతో అక్షరాస్యత శాతం కొంచం తక్కు వగా ఉంది. కాబట్టి దీన్ని చదువుకున్న వారందరు చాలెంజ్‌గా తీసుకుని అక్షారస్యత సాధించేందుకు కృ షి చేయాలి. అలాగే వృత్తి విద్య శిక్షణ ద్వారా మహిళ సాధికారత సాధ్యమవుతుంది. మండలాన్ని వంద శా తం అక్షరాస్యత మండలంగా చేయడంలో అందరు కృషి చేయాలి.

\-పురుషోత్తం నాయక్, వయోజన విద్యా జిల్లా ప్రాజెక్టు అధికారి

రిజర్వేషన్లపై ఉత్కంఠ..

(5వ పేజీ తరువాయి)

అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల నియామకం కూడా పూర్తయింది. సిబ్బందికి శిక్షణ కూడ జరుగుతుంది. ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు బిజీగా ఉన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు ఎప్పుడైన నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉంది.

● జిల్లాలో 306 పంచాయతీలకు జరగనున్న ఎన్నికలు..

జిల్లాలోని 306 పంచాయతీలకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. గతంలో 311 గ్రామ పంచాయతీలు ఉండగా హాజీపూర్ మండలంలోని వేంపల్లి, కొత్తపల్లి, ముల్కల్ల, నర్సింగాపూర్, చందనాపూర్, గుడిపేట, నంనూర్ గ్రామాలను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో కలిపారు. అలాగే జైపూర్ మండలంలోని గోపాల్‌పూర్, కాసిపేట మండలంలోని వరిపేట, జన్నారం మండలంలోని చర్లపల్లి, మొర్రి గూడ, గ్రామాలను పంచాయతీలుగా మార్చాలంటూ వినతులు ఉన్నాయి. కొత్తగా గ్రామ పంచాయతీలు ఏర్పాటు కాని పక్షంలో 306 పంచాయతీలకు మాత్ర మే ఎన్నికలు జరిగే అవకాశాలు ఉంటాయి. జిల్లా వ్యాప్తంగా ఎంపీటీసీ స్థానాలు 129 ఉండగా జడ్పీటీసీ స్థానాలు 16, ఎంపీపీ స్థానాలు 16 ఉన్నాయి. పంచాయతి ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రి ఇప్పటికే జిల్లాకు చేరుకోగా ఎన్నికలు నిర్వహించడమే మిగిలి ఉంది.

ఉత్తమ రైతులకు సన్మానం

బెల్లంపల్లి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : పాత పంట రకాలు సాగు చేస్తున్న కృషి విజ్ఞాన కేంద్రం ఆదివాసీ రైతులకు శుక్రవారం సంగారెడ్డి జిల్లాలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఉత్తమ రైతు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 16 కేవీకేల నుంచి శాస్త్రవేత్తలు, పాత పాటలు సాగు చేస్తున్న రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ త్రిలోచనమహాపత్ర, షేక్ మీరాలు పాత పంటల రకాలు, రైతుల హక్కులు వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. బెల్లంపల్లి కేవీకేకు చెందిన ఆత్రం భీంరావు, నైతం రఘు, తిర్యాణి మండలానికి చెందిన రైతులను ఘనంగా శాలువాలతో సన్మానించినట్లు బెల్లంపల్లి కేవీకే ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కోట శివకృష్ణ తెలిపారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ లక్ష్మణ్

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): పిల్లలు పట్టుదల క్రమ శిక్షణతో చదవాలని వాగేశ్వరి కళాశాల ప్రిన్సిపల్ అప్పని లక్ష్మన్ అన్నారు. పట్టణంలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కళాశాల వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదల ఉంటే అన్ని సాధించగలుగుతామన్నారు. లక్ష్యం ఎంచుకుని దాని సాధన కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, మహేందర్, సాగర్, శ్రీనివాస్, నరేష్, వెంకటరమణ, వంశీతో పాటు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహ ఆవిష్కరణ

బెల్లంపల్లి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : జాతీయసైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పూలే, సాయిత్రిబాయిపూలే, పెరియార్ అంబేద్కర్ విగ్రహాలను శుక్రవారం బెల్లంపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ప్రొఫెసర్ సుదర్శన్ బాలబోయిన, విజ్ఞాన దర్శిని అధ్యక్షులు రమేష్‌లు హాజరై మాట్లాడారు. పూలే, సావిత్రిబాయిపూలే, అంబేద్కర్, పెరియార్‌లు చేసిన సేవల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది కాంపల్లి ఉదయ్‌కాంత్, రంగ ప్రశాంత్ బీసీ మహిళ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు తోటపల్లి భూమన్న, కవి, రచయిత తోకల రాజేశం, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్, అధికారులు సరిత, విజయలక్ష్మీ, విగ్రహ ప్రతిష్ట కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గుడిసెల శ్రీహరి, శ్రీధర్, సభ్యులు జ్యోతికుమార్, పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ



న్యూ జెరూసలేం చర్చి నిర్వాహకులు రామకృష్ణ, స్వర్ణ

కాసిపేట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని భరత్‌కాల నీకి చెందిన 23 మంది మహిళలకు శుక్రవారం సోమగూడెం న్యూజెరూసలేం చర్చీ నిర్వాహకులు 23 కుట్టు మిషన్‌లను అందజేశారు. నిర్వహకులు చెన్నూరి స్వర్ణ, రామకృష్ణ మాట్లాడుతూ మహిళలను స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కుట్టు మిషన్‌లను అందించామన్నారు. గత నెలలో జోసెఫ్ షారోన్, ఎస్తేరా షారోన్‌ల ఆధ్వర్యంలో సోమగూడెంలో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నెల రోజులుగా 95 మందికి కుట్టు మిషన్‌లపై శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణ అనంతరం కుట్టు మిషన్‌లతో పాటు సర్టిఫికెట్లను అందించామన్నారు. గ్రామాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ ఎండీ అశ్రాఫ్, మహిళలు పాల్గొన్నారు.

పరీక్షలంటే భయం వీడాలి

కాసిపేట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : పరీక్షలంటే భయం వీడాలని, మంచి ఫలితాలు సాధించాలని డిస్ట్రిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ జాదవ్ అంబాజీ అన్నారు. శుక్రవారం దేవాపూర్ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలతో పాటు రేగులగూడెం ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పది పరీక్షలను ప్రశాంతంగా రాయాలని, ప్రణాళిక బద్ధంగా పాఠాలను చదువుకోవాలన్నారు. పౌష్టికాహార తీసుకుని ఆరోగ్యంగా ఉన్నప్పుడు దేనినైనా ఎదుర్కొనే వీలుంటుందన్నారు. ఒత్తిడిని ఎదుర్కొనేందుకు యోగా, ధ్యానం చేయాలన్నారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రధానోపాధ్యాయులు రొడ్డ గోపాల్ పాల్గొన్నారు.

డ్రోన్ పిచికారి వినియోగంపై అవగాహన

భీమారం, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఖాజీ పల్లి గ్రామంలో డ్రోన్ ద్వారా తెగులు, పురుగుల మందుల పిచికారి వల్ల కలిగే లాభాలపై శుక్రవారం చెన్నూరు వ్యవసాయ సంచాలకులు ప్రసాద్ అవగాహన కల్పించారు. డ్రోన్‌తో పిచికారి చేయడం వల్ల రైతులకు సమయం ఆదా అవుతుందని తెలిపారు. అనంతరం మామిడి తోటను పరిశీలించారు. మామిడిలో తేనె మంచు పురుగు, ఆంత్రక్రోనోస్ గమనించామన్నారు. దీని నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులకు ఏమైనా సందేహాలుంటే వ్యవసాయాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్‌కు గాయాలు

నెన్నెల, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) నెన్నెల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బాగాల సంతోష్ శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. విధులు ముగించుకొని తన స్వగ్రామం ఎల్లారానికి బైక్‌పై వెల్తుండగా నర్సరీ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో కుడికాలు విరిగింది. ముఖంపై గాయాలయ్యాయి. అటువైపు వెళ్లే ప్రయాణికులు గమనించి పోలీసులకు, సమాచారం అందించారు. 108 అంబులెన్స్‌లో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై ప్రసాద్ సంఘటన స్థలానికి చెరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం సస్పెన్షన్

వేమనపల్లి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : వేమనపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్‌ను సస్పెండ్ అయ్యారు. పాఠశాలలో బియ్యంను పక్కదారి పట్టించాడనే ఆరోపణల మేరకు ఉట్నూరు ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా సస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వేమనపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్‌గా మాధవ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

ఉపాధ్యాయుల సర్దుబాటు

కోటపల్లి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పాత దేవులవాడ, అన్నారం, రాపనపల్లి ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండగా విద్యార్థులు లేని పాఠశాలల నుంచి ఈ పాఠశాలలకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తూ జిల్లా విద్యాశాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. కోటపల్లి ప్రాథమిక పాఠశాల నుంచి స్వాతి అనే ఉపాధ్యాయురాలు పాత దేవులవాడ పాఠశాలకు, సర్వాయిపేట పాఠశాల నుంచి గజల పర్వీన్ అన్నారం పాఠశాలకు, జనగామ నుంచి రంజిత అనే ఉపాధ్యాయురాలు రాపన్ పల్లి పాఠశాలలకు సర్దుబాటు చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. ఫిబ్రవరి 21న వెలువడగా వారం రోజులు అవుతున్నా సదరు ఉపాధ్యాయురాళ్ల సర్దుబాటు చేసిన పాఠశాలల్లో జాయిన్ కాకపోవడం వీరిని విద్యాశాఖ అధికారులు రిలీవ్ చేయకపోవడంపై విమర్శలు వెలువడుతున్నాయి.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

బెల్లంపల్లి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని ఎంసీపీఐయూ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం బెల్లంపల్లిలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ మురళికి వినతి పత్రం అందించారు. ఈసంద ర్భంగా జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్‌లు మాట్లాడుతూ పదేళ్లుగా పాలన సాగించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలను పరిష్కరించకుండా మోసం చేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా ప్రజల సమస్యలను పట్టించుకోవడంలో విఫలమైందన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయాలని, హామీల అమలుకు కావాల్సిన నిధుల సేకరణకు 100 కోట్లు ఆస్తి పైబడి ఉన్న వారందరికి ప్రజా సంక్షేమ టాక్స్‌ను అమలు చేయాలని, ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోలనలు చేస్తామన్నారు. నాయకులు రమేష్, సతీష్ పాల్గొన్నారు.

నేతకాని మహర్‌ను గ్రూప్ సీ లో ఉంచాలి

ఎస్సీవర్గీకరణ చైర్మన్ షమీమ్ అక్తర్‌కు వినతి

మందమర్రిటౌన్/గర్మిళ్ల ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ గ్రూపులకు సంబంధించి ఎస్సీ వర్గీకరణ 1,2,3కీ బదులుగా ఏబీసీడీలను ఏ ర్పాటు చేయాలని నేతకాని మహర్‌ను గ్రూప్‌సీలో ఉంచాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్‌లో ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ సమీమ్ అక్తర్‌కు నేతకాని మహర్ సంక్షేమ సంఘం వినతిప త్రం సమర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు మాట్లాడుతూ మాల, మరికొన్ని అభివృద్ధి చెందిన కులాలను గ్రూప్‌సీలో చేర్చాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన వర్గీకరణ నివేదికలో మాల, సాలే, నేతకానీలను గ్రూప్‌సీలో చేర్చడం వల్ల తమ కులానికి తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. నేతకాని కులానికి ప్రత్యేక గ్రూపు ఏర్పాటు చేయాలన్నారు. దీనిపై కమిషన్ సానుకూలాంగా స్పందించినట్లు తెలిపారు. నేతకాని జిల్లా మహిళ అధ్యక్షురాలు కామెర అనూష, రాష్ట్ర యువజన అధ్యక్షు లు అనపర్తి యువరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సంతోష్, నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జుమ్మిడి గోపాల్ పాల్గొన్నారు.



చైర్మన్‌కు వనతి చేస్తున్న నేతకాని మహర్ నాయకులు

ఉద్యోగికి సన్మానం

కాసిపేట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : 37 ఏళ్లగా మెకానికల్ ఫోర్‌మెన్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఒడ్నాల రాజన్న దంపతులను శుక్రవారం కాసిపేట గనిపై అధికారులు, కార్మిక సంఘాల నాయకులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. కాసిపేట గనిలో ఫిట్టర్, మెకానికల్ ఫోర్‌మెన్‌గా రాజన్న పని చేశాడు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ భూశం కరయ్య, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, బియ్యాల వెంకటస్వామి, పిట్ సెక్రటరీ మీనుగు లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, జె. రవీందర్, రాజశేఖర్, బన్న లక్ష్మణ్‌దాస్, సమ్మయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డు ఉపాధ్యాయుడికి..

తాండూర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : ఎంపీపీఎస్ అచ్చలాపూర్ పాఠశాల రైటైర్డు ఉపాధ్యాయులు ఇందూరి ఆశాలు పదవీ విరమణ పొందగా శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో మ ల్లేశం, ఎంపీడీవో శ్రీనివాస్‌లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, మధుసూదన్, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

జైపూర్ : ఎస్టీపీపీలో అడిషనల్ జనరల్ మేనేజర్ ఫైనాన్స్ అధికారిగా పనిచేసి శుక్రవారం పదవీ విరమణ పొందుతున్న సుధాకర్‌ను అధికారులు, ఉద్యోగులు ఎస్టీపీపీ అతిథి గృహంలో ఘనంగా సన్మానించారు. ఎస్టీపీపీ ఇన్‌చార్జి ఈడీ శ్రీనివాసులు మాట్లాడుతూ సుధాకర్‌తో పనిచేసిన అనుభవాలను పంచుకున్నారు. సింగరేణిలో 36 ఏళ్లు వివిధ ఏరియాల్లో, వివిధ హోదాల్లో సంస్థలో మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. అధికారులు జేఎన్ సింగ్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ సత్యనారాయణ, సంతోష్‌కుమార్, ప్రసాద్, సుధాకర్ పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే

మందమర్రిటౌన్ : పట్టణంలోని మార్కెట్ సెంటర్‌లో శుక్రవారం టైలర్స్‌డే వేడుకలను మేర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మార్కెట్ వర్తక సంఘం అధ్యక్ష ప్రధానకర్యదర్శులు విజయ్, మంద తిరుమలు, గంప ఆంజనేయులు మాట్లాడుతూ దర్జీలకు ప్రభుత్వ పరంగా సహకారం అందించాలని కోరారు. మేర సంఘం పట్టణ అధ్యక్షులు రాయబారపు వెంకన్న, గౌరవ అధ్యక్షులు రాయబారపు జనార్ధన్, నాయకులు రవీందర్, కిరణ్, సూర్యనారాయణ, గంగాధర్ లక్ష్మణ్, వెంకన్న, రాము పాల్గొన్నారు.

గర్మిళ్ల : మంచిర్యాలలో మేరు సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు అంజయ్య, అధ్యక్షులు గట్టయ్య, నాయకులు సత్యనారాయణ, అశోక్, రాజబాబు, కిశోర్, శ్రీనివాస్, హరికృష్ణ, చంద్రకాంత్, మల్లేష్, సీతారాములు పాల్గొన్నారు.

బెల్లంపల్లి : పట్టణంలో శుక్రవారం టైలర్స్‌డే వేడుకలను టైలర్స్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గెల్లి రాజలింగు యాదవ్ ఘనంగా నిర్వహించారు. కుట్టు మిషన్ సృష్టికర్త విలియమ్స్ హో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దర్జీలు రాములు, సత్యనారాయణ, రమేష్, సత్యనారాయణ, శంకర్, చంద్రయ్య, సుదర్శన్, శ్రీనివాస్, రాజు, పాల్గొన్నారు.

తాండూర్ : ప్రపంచ టైలర్స్ డే దినోత్సవాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని ఐబీలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏండ్ల తరబడి టైలరింగ్ వృత్తిని చేస్తున్న దర్జీలను ఘనంగా శాలువాలతో సన్మానించారు. వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వాసవీయన్ జిల్లా కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ గోల్డెన్ స్టార్ కేశెట్టి సంతోష్‌కుమార్, మండల అధ్యక్షుడు మధుసూదన్, నరేష్, మహేష్, మణికృష్ణ, సంతోష్, కల్పన, కరుణ పాల్గొన్నారు.



బెల్లంపల్లిలో విలియమ్స్ హో చిత్రపటానికి పూలమాల వేస్తున్న టైలర్స్ అసోసియేషన్ నాయకులు

కాసిపేట : కుట్టు మిషన్ సృష్టికర్త విలియమ్స్ హో జయంతిని పురస్కరించుకుని సోమగూడెం ఎక్స్‌రోడ్డు వద్ద టైలర్స్ అసోసియేషన్ నాయకులు టైలర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. విలియమ్స్ హో చిత్రపటానికి అధ్యక్షుడు ఆడెపు పరమేశ్వర్ పూల మాలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రెడిమేడ్ దుస్తులు రావడంతో దర్జీల బతకులు ఆగమయ్యాయన్నారు. ప్రభుత్వం రాయితీపై కుట్టు మిషన్‌లు, పరికరాలు, పింఛన్‌లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజమౌళి, రాజిరెడ్డి, శేఖర్, రవీందర్, లక్ష్మణ్, రాజనర్సు, సదయ్య, తిరుపతి, రాయమల్లు పాల్గొన్నారు.



రిజర్వేషన్లపై ఉత్కంఠ..



- స్థానిక ఎన్నికల్లో మారనున్న సమీకరణాలు
- జడ్పీ నుంచి సర్పంచ్ వరకు అదే తీరు
- ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు మళ్లీ ఉండవు
- పూర్తి స్పష్టత లేక నేతల్లో తర్జనభర్జన
- అయోమయంలో ఆశావహులు

మంచిర్యాల, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియడంతో ఇక రాజకీయం స్థానిక సంస్థల ఎన్నికలవైపు మళ్లుతోంది. ఈ నెల 3న ఎమ్మె ల్సీ ఫలితాల విడుదలతో ఆ ప్రక్రియ ముగియనుంది. దీంతో నాయకుల దృష్టంతా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై కేంద్రీకృతం అవుతుంది. స్థానిక సంస్థల రిజర్వేషన్లు మారనుండడంతో ఆశావహుల్లో సమీక రణాలు రోజురోజుకూ మారుతున్నాయి. పంచాయతీ ఎన్నికల కన్నా ముందే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నిక లు జరుగనున్నట్లు తెలుస్తుండడంతో ప్రాదేశిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న నేతలు రిజర్వేషన్ల విషయంలో తర్జనభర్జన పడుతున్నారు. తాము పోటీ చేయదల్చుకున్న స్థానంలో రిజర్వేషన్ ఏది అమలవుతుందో స్పష్టత లేక సందిగ్ధ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లకు గత ప్రభుత్వం రెండు విడతలుగా వర్తించేలా 2018లో పంచాయతీ రాజ్ చట్టాన్ని తీసుకొచ్చింది. డిసెంబర్‌లో నిర్వహించిన శాసనసభ సమావేశాల్లో పంచాయతీరాజ్ చట్టసవరణ బిల్లు-2024 ఆమోదం పొందడంతో ఒకే దఫా మాత్రమే రిజర్వేషన్లు అమలు కానున్నాయి. ఫలితంగా ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు మారనున్నాయి. దీంతో ప్రాదేశిక ఎన్నికల్లో పోటీ చేయాలని ఉత్సాహపడుతున్న నేతల్లో కొత్త రిజర్వేషన్లు ఎలా ఉంటాయోననే ఆసక్తి నెలకొంది. రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు మారనుండ

గతంలో రెండు నెలలు ముందుగానే...

ప్రాదేశిక నియోజకవర్గాల పాలకవర్గాల గడువు [illegible] ప్రభుత్వం అంతకుముందు 2019లో అప్పటి పాలకవర్గాల గడువు ఐదేళ్లు ముగియకముందే, రెం డు నెలల ముందుగానే అంటే మే 15న ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసింది. దీంతో అప్పుడు ఎన్నికైన కొ త్త పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టడానికి రెండు నెలలు వేచి ఉండాల్సి వచ్చింది. 2019లో కొలువుదీరిన పాలకవర్గాల ఐదేళ్లగడువు 2024 జూలైలో ముగిసిన వెంటనే ఎన్నికలు జరుగకపోవడంతో అప్పటి నుంచి జిల్లా పరిషత్‌లు, ఎంపీటీసీల్లో ప్రత్యేకాధికారుల పా లన కొనసాగుతుంది.

మొదలైన కసరత్తు...

జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహణకు రాష్ట్రంలో ఇప్పటికే కసరత్తు మొదలైంది. ఈ స్థానాల ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ముసాయిదా తుది జాబితాల ప్రచురణ గత నెల 15వ తేదీతో ముగిసింది. ఎన్నికల నిర్వహణకు రిటర్నింగ్ అధికారులు..

(తరువాయి 7లో)

నూతన కమిటీ ఎన్నిక

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ జిల్లా గిరిజన సంక్షేమశాఖ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నూతన కమిటీని శుక్రవారం మంచిర్యాలలో ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. గౌరవాధ్యక్షులుగా నైతం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా స్వాతి, ఉపాధ్యక్షులుగా రాజేందర్, కోశాధికారిగా సంతోష్, కార్యదర్శిగా వినోద్, మహిళ కార్యదర్శిగా చంద్రకళ, సంయుక్త కార్యదర్శిగా లక్ష్మణ్, సభ్యులుగా శంకర్, శోభన్, భీంరావు, భాగ్య, లక్ష్మీ, వెంకటేష్, నర్సయ్యలను ఎన్నుకున్నారు. అనంతరం డీటీడబ్ల్యూవో అంబాజీని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కార్య క్రమంలో నారాయణ, యాకుబ్, వర్సిమ తదితరులు పాల్గొన్నారు

బర్డ్ ఫెస్టివల్



బర్డ్ ఫెస్టివల్‌లో పక్షులను గుర్తిస్తున్న విద్యార్థులు

లక్షెట్టిపేట, ఫిబ్రవరి28 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట అటవీశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బర్డ్‌ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా స్థా నిక వైష్ణవికళాశాల విద్యార్థులచే వెంకట్రావుపేట చెరువువద్ద బర్డ్‌ఎక్స్‌పర్ట్ అధికారులు వివిధరకాల పక్షులను గుర్తించి వాటి పేర్లను విద్యార్థులకు వివ రించారు. ఈకార్యక్రమంలో లక్షెట్టిపేట రేంజ్ అధికారి అత్తెసుభాష్, ఎఫ్‌బీవో సత్తయ్య, కళాశాల ప్రిన్సిపల్ ఆకుల కిరణ్ కుమార్‌తో పాటు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు, సిబ్బంది ఉన్నారు.

వేలాల ఆలయ హుండీ లెక్కింపు



వేలాలలో హుండీ ఆదాయం లెక్కిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

జైపూర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : వేలాల మహాశివరాత్రి జాతర ఆదాయం రూ. 46,90,205 సమకూరినట్లు ఆలయ ఈవో రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం వేలాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, ఎస్‌ఐలు శ్రీధర్, నాగరాజు, ఎంపీడీవో సత్యనారా యణ, ఎంపీవో బాపురావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విద్యాసాగర్ సమక్షంలో హుండీలను లెక్కించారు. సాయంత్రం అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం బుధవారం గుట్టపైన ప్రత్యేక దర్శనం, ప్రసాదం, టికెట్లు, హుండీల ద్వారా రూ. 18,47,810 ఆదాయం రాగా, గురువారం గుట్ట కింద జరిగిన జాతరలో ప్రత్యేక దర్శనం, ప్రసాదం, టికెట్ల ద్వారా రూ. 28,42,455 ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు. హుండీల ద్వారా 2.800 గ్రాముల బంగారం, 1.650 గ్రాముల వెండి వచ్చినట్లు తెలిపారు.

ఘనంగా అష్టలక్ష్మి సహిత చండీ హోమం..

- అదనపు కలెక్టర్ ప్రత్యేక పూజలు



యాగశాలలో శివలింగానికి అభిషేకం చేస్తున్న అదనపు కలెక్టర్ మోతిలాల్

నస్పూర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్‌లో జరుగుతున్న విశ్వశాంతి మహాయాగ మహోత్సవంలో భాగంగా శుక్రవారం అష్టలక్ష్మి సహిత విశేష చండీ హోమం, అమ్మవారికి లక్ష కుంకుమార్చన, దశ సహస్ర పది వేల రజత కమలాలతో పుష్పార్చన పూజలు వైభవంగా జరిగాయి. ఉదయం గోపూజ, తులసీ పూజ, శ్రీ రుద్ర సహిత మృత్యుంజయ హోమాలు, రుద్రాభిషేకం, కుంకుమార్చన, విష్ణు సహస్ర నామ, లలిత సహస్ర నామ, సౌందర్య లహరి పారాయణ, హనుమాన్ చాలీసా పారాయణ, రుద్రక్రమార్చన, బిల్వార్చనలు పూజలు జరిగాయి. కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న అయుత చండీ, అతి రుద్ర మహా యాగంలో భాగంగా శుక్రవారం అదనపు కలెక్టర్ మోతిలాల్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి చండీ హోమంలో కూర్చున్నారు. అనంతరం యాగశాల చుట్టూ వేదపండితులతో కలిసి ప్రదక్షిణ చేశారు.

ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు

గర్మిళ్ల, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల పట్టణంలోని సంజీవయ్య కాలనీ బైపాస్ రోడ్డులోని రజక సంఘం భవనంలో బంజారా నాయకులు సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారీ దూపానాయక్ ఆధ్వర్యంలో బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ చేసిన ఆధ్యాత్మి క కార్యక్రమాలను నియమ నిబంధనలను నిష్టగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర రాజునాయక్, ఇంద ల్, రాంబాబు, హేమ్లా నాయక్, పురుషోత్తం నాయక్, రాజునాయక్ , మహిళలు పాల్గొన్నారు.

పీసీసీ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే

మంచిర్యాల క్రైం, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేం సాగర్‌రావుతో పాటు పీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు. శుక్రవారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ముఖ్యమంతి ఎనుముల రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్రమంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సీ, పాల్గొన్నారు.

రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

- కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో రంజాన్ పండగను శాంతియుత వాతావరణంలో సామరస్యంగా జరుపుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ మాసం, ఈద్‌ఉల్‌ఫితర్ పండగ నిర్వహణకు సంబంధితశాఖల సమన్వయంతో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, రేషన్ ఇతర సౌకర్యాలపై శ్రద్ధ వహించాలన్నారు. మసీదులు, ప్రార్ధనా మందిరాలు, ప్రజా ప్రదే శాల్లో శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రజలందరు పండగలను సామరస్యంగా సంతోషంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపుకలెక్టర్ మోతిలాల్, ఆర్డీవోలు శ్రీనివాస్‌రావు, హరికృష్ణ, ఏసీపీలు ప్రకాష్, వెంకటేశ్వర్లు, డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్, డీపీవో వెంక టేశ్వర్‌రావు, షైనార్టీ అధికారి రాజేషశ్వరి ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లాలో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్, పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 5నుంచి 25వరకు జరగనున్న ఇంటర్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు. పరీక్షల నిర్వహణకు 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.

పలకా, బలపం పట్టి.. అక్షరాలు దిద్ది

- అభ్యసన కేంద్రాలతో సంపూర్ణ అక్షరాస్యత దిశగా అడుగులు
- 'ఈచ్ వన్ టీచ్ ఫైవ్' నినాదంతో చదువులో ముందుకు
- చదువుతో పాటు వృత్తివిద్య శిక్షణ తరగతులు
- ఆసక్తి చూపుతున్న మహిళలు

7

మొండి బకాయిలపై నజర్..

6

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

- ఘనంగా సైన్స్ దినోత్సవం

నస్పూర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : స్థానిక రేడియంట్ స్కూల్‌లో శుక్రవారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురష్కరించుకుని సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. విద్యార్థులు వివిధ శాస్త్ర ప్రదర్శనలు రూపొందించి ఆవిష్కరించారు. సైన్స్ ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులు తమ సృ జనాత్మకతను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అమన్ ప్రసాద్, ప్రిన్సిపల్ రజినీ మాట్లాడుతూ విద్యార్థుల్లో పరిశోధన దృక్పథాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట: పట్టణంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సైన్స్‌ఎక్స్‌పో కార్యక్రమాలను చేపట్టగా విద్యార్థులు వివిధ రకాల పరిక రాలను తయారు చేసి వాటి వినియోగాన్ని వివరించారు. ఈకార్యక్ర మంలో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గర్మిళ్ల: మంచిర్యాలలోని శ్రీచైతన్య స్కూల్ లక్ష్మీనగర్ బ్రాంచ్‌లో శుక్రవారం నేషనల్ సైన్స్‌డేను ఘనంగా నిర్వహించారు. సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు వివిధ సైన్స్ ప్రదర్శనలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కిరణ్‌కుమార్ హాజరై ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఏజీఎం అరవింద్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఆయూబ్ పాల్గొన్నారు.

భీమారం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్ర వారం సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కన్నెపల్లి : కన్నెపల్లిలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సైన్స్ మేళా, రంగోళి, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యారులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్ పాల్గొన్నారు.





మంచిర్యాలలో సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు, నస్పూర్‌లో పాఠశాలలో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థులు

మందమర్రిరూరల్ : మండలంలోని ఆదర్శ పాఠశాలలో శుక్ర వారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగానిర్వహించారు. విద్యార్థులు వివిధ సైన్స్ ప్రదర్శనలు చేసి ఆకట్టుకున్నారు. అంతకు ముందు ప్రిన్సిపాల్ సారాతస్లీమా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. విద్యార్థులు పాల్గొన్నారు.

కోటపల్లి: మండల కేంద్రంలోని పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ కళాశాల, కేజీబీవీ, తదితర పాఠశాలల్లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ శాస్త్రవేత్త సీవీ రామన్‌చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పాఠశాలలో సైన్స్‌ఫేర్ ఏర్పాటు చేసి విద్యార్థులకు సైన్స్‌ప్రా ముఖ్యతను వివరించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాజశేఖర్, కేజీబీవీ ప్రత్యేకాధికారిణి హరిత, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

చెన్నూరు : మండలంలోని పొక్కూరు పాఠశాలలో శాస్త్రవేత్త సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు సైన్స్ ప్రదర్శనలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దత్తకుమార్ పాల్గొన్నారు.

లక్షెట్టి పేట : లక్షెట్టిపేట మండలంలోని జెండా వెంకటాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్‌డే దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సైన్స్ పితామహుడు సివి రామన్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు ఆర్పించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం యశోధర మాట్లాడారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ స్పేర్‌లను తిలకించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు శివయ్య, దుర్గాప్రసాద్, రహేనాబేగం, రమేశ్, వ్యాయామ ఉపాధ్యాయుడు బెల్లం శ్రీనివాస్, రవీందర్, వంశీ పాల్గొన్నారు.



లక్షెట్టిపేట శ్రీచైతన్య పాఠశాలలో సైన్స్‌ఎక్స్‌ఫో



సీవీ రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కోటపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్

అందుబాటులో యూరియా

జన్నారం, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఎరువుల విక్రయకేంద్రాల్లో అందుబాటులో యూరియా ఉన్నట్లు ఏవో సంగీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఇప్పటికి 88.44 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, శనివారం మరో 90 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

మరమ్మతులకు నోచుకోని ట్రాఫిక్ సిగ్నల్స్...



తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద పని చేయని సిగ్నల్స్

నస్పూర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే సిగ్నలింగ్ వ్యవస్థ దాదాపు ఏడాది నుంచి పనిచేయ డం లేదు. మరమ్మతులకు నోచుకోక అలం కార ప్రాయంగా మారాయి. నస్పూర్‌లోని సీసీసీ కార్నర్, తెలంగాణతల్లి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ నియంత్రణ సిగ్నల్స్ మరమ్మతులకు నోచుకోక వాహనాల చోదకులు నానాఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఫలితంగా ట్రాఫిక్ నియంత్రణ అస్తవ్యస్తంగా తయారైంది. నిజామాబాద్ - జగ్దల్‌పూర్ వరకుఉన్న 63వ జాతీయ రహదారి మధ్యగల నస్పూర్‌లో రెండు చౌరస్తాల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. నిత్యంవేలాది వాహనాలు జాతీయ రహదారిపై ప్రయాణిస్తుంటాయి. కోల్ బెల్ట్ ప్రాంతం కావడం స్థానిక వాహనాలతో పాటు జాతీయ రహదారిపై ప్రయాణించే బస్సులు, లారీలు, కార్లతో నిత్యం రద్దీగా ఉంటుంది. ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడం వల్ల అడ్డదిడ్డంగా వాహనదారులు రోడ్డు క్రాస్ చేయడం వలన చిన్నచిన్న ప్రమాదాలు జరుగుతున్నాయి.

ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేసిన సమయంలో ఏ మార్గంలోకి వెళ్లాలన్న ఓ నిమిషం ఆగి వాహనదారులు నెమ్మదిగా ముందుకు వెళ్లేవారు, కానీ ప్రసుతం సిగ్నల్స్ పని చేయకపోవడం మూలంగా అడ్డదిడ్డంగా ఇష్టానుసారంగా వాహనదారులు రోడ్డును క్రాస్ చేస్తున్నారు. అధికారులు చర్యలు చేపట్టి ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేసే విధంగా మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై స్థానిక ఎస్సై సుగుణాకర్‌ను సంప్రదించగా ట్రాఫిక్ సిగ్నల్స్ మెంటనెన్స్ మున్సిపాలిటీ చూస్తుందని, మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి త్వరలోనే పని చేసే విధంగా చర్యలు చేపడుతామన్నారు.